దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టుకో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666

సంపుటి : 24 | సంచిక : 68 | ది.10-5-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## టెరిటోరియల్ ఆర్మీ సభ్యులుగా దోనీ, సచిన్.. బార్డర్ నుంచి పిలుపు



**న్యూఢిల్లీ,మే 9 (వార్తాప్రభ) :** అన్ని నిబంధనలు తుంగలోకి తొక్కి భారత్ పైకి దాడులతో రెచ్చిపోతున్న పాకిస్థాన్ కు ఇండియన్ ఆర్మీ గట్టి బుద్ధి చెబుతుతోంది. నిన్నటి నుంచి పాక్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను భారత్ తిప్పికొడుతోంది. ఈ క్రమంలో ఇవాళ రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులతో సమావేశమయ్యారు. ఆపరేషన్ సిందూర్ తదనంతరం పరిణామాలపై ఈ భేటీలో చర్చించారు. ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నౌకాదళ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠి, వైమానిక దళ అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ లు హాజరైన ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఇండియన్ ఆర్మీని మరింత దృఢంగా తయారు చేసేందుకు అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని ఇవాళ కేంద్రం ఆర్మీ చీఫ్ కు అధికారాలు ఇచ్చింది.

**రంగంలోకి టెరిటోరియల్ ఆర్మీ:** భారత్ – పాక్ మధ్య నెలకొన్న టెన్షన్ వాతావరణం నేపథ్యంలో ఆర్మీ చీఫ్ అధికారాలను విస్తరిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టెరిటోరియల్ ఆర్మీలోని అందరు అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలవడానికి అధికారం కల్పిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దేశం క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు భారత ఆర్మీతో కలిసి ప్రత్యర్థితో తలపడేందుకు టెరిటోలన్ ఆర్మీ సిద్ధంగా ఉంటుంది. ఇందులో సిబ్బంది, అధికారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే ట్రైనింగ్ ఇస్తారు. వీరంతా బయట ఉద్యోగాలు చేసుకుంటూనే స్వచ్ఛందంగా ఆర్మీతో పని చేస్తుంటారు. ఇందులో కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు ఇతర ప్రయోజనాలు (క్యాంటీన్, మెడికల్, ఎల్‌టీ అలవెన్సులు) అందిస్తారు. 1962,1965, 1971 యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి ఈ టెరిటోరియల్ ఆర్మీ పనిచేశారు. అందులో ఇప్పటికిప్పుడు 14 టెరిటోరియల్ ఆర్మీ బెటాలియన్లను విధుల్లోకి తక్షణమే రప్పించాలని నిర్ణయించారు. పార్ట్ టైమ్ వాలంటీర్లతో కూడిన మిలటరీ రిజర్వ్ ఫోర్స్. ఇందులో అధికారులు, జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లు, నాన్–కమిషన్డ్ ఆఫీసర్లు ఇతర సిబ్బంది ఉంటారు. వీరు భారత సైన్యంలోని వారితో సమానమైన ర్యాంక్‌లను కలిగి ఉంటూనే సమాజంలో తమ పనులు తాము చేసుకుంటారు.

**ఇందులో ధోని, సచిన్..:** టెరిటోరియల్ ఆర్మీలో చాలా మంది ప్రముఖులు, సెలబ్రెటీలు ఉన్నారు. టీమిండియా మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని, మాజీ కెప్టెన్ కపిల్ దేవ్, షూటర్ అభినవ్ బింద్రా, అనురాగ్ ఠాకూర్, సచిన్ పైలట్, మలయాలం యాక్టర్ మోహన్ లాల్, నానా పటేకర్ తదితరులు ఈ టెరిడోరియల్ ఆర్మీలో ఉన్నారు. ఇందులో ఎంఎస్ ధోని, లెఫ్టినెంట్ కల్నల్ హోదా లో 106ఏ టీఏ బెటాలియన్ ప్యారా చూట్ రెజిమెంట్ లో ఉండగా సచిన్ టెండూల్కర్ భారత వైమానిక దళంలో గ్రూప్ కెప్టెన్ గా ఉన్నారు. అయితే దేశ రక్షణలో 'టెరిటోరియల్ ఆర్మీ' పాత్ర ముఖ్యమైనది. ఈ నేప థ్యంలో ధోని, సచిన్ వంటి క్రికెటర్లను యుద్ధానికి పంపితే, వారి పాత్ర కూడా ముఖ్యమైనది కావచ్చు. కానీ అది పూర్తిగా సైన్యం అవసరాలపై ఆధారపడి ఉంటుంది. గతంలో భారత స్టార్ క్రికెటర్ హేము అధికారి రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్నారు. ఆ సమయంలో, అతనికి లెఫ్టినెంట్ కల్నల్ హోదా లభించింది.

# అగ్ని వీర్ మరణం

## •ఐదుగురిని మట్టుబెట్టి • నెలకొరిగిన సీమ సింహం

**అనంత పురం,మే 9 (వార్తాప్రభ) :** కశ్మీర్ అంతర్జాతీయ సరిహద్దు రేఖలో కాల్పులకు తెగబడిన పాక్ సైనికులను భారత ఆర్మీ తిప్పికొడుతున్న తరుణంలో..ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఓ యువజవాన్ వీరమరణం పొందాడు. ఐదుగురు శత్రువులను హతమార్చిమరీ ప్రాణం వదిలాడు. ఈ సమాచారంతో దేశవ్యాప్తంగా భారతీయులు విషాదంలో మునిగిపోయారు. జై జవాన్ అంటూ నినదించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆపరేషన్ సిందూర్ లో ఉగ్ర మూకల స్థావరాలను భారత సైన్యం మట్టుబెట్టిన స్థితిలో పాక్ సైన్యం ఉక్రోశంతో పూంచ్ జిల్లాలోని ఎల్ ఓసీలో కాల్పులకు తెగబడింది. సుమారు 15 మంది పౌరులను పొట్టన పెట్టుకుంది. ఇక పాక్ సైనికులకు తగిన బుద్ధి చెప్పటానికి భారత ఆర్మీ కూడా కాల్పులు చేపట్టింది. ఈ కాల్పుల్లో ఎఫ్డీ రెజిమెంట్ లాన్స్ నాయక్ దినేష్ కుమార్ నేలకొరిగారు. శుక్రవారం ఈ కాల్పులు కొనసాగాయి. ఈ కాల్పుల్లో శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలానికి చెందిన కల్లి తండాకు చెందిన మురళి నాయక్ ( 25) వీరమరణం పొందారు. ఈ పరస్పర కాల్పుల్లో ఐదుగురు పాక్ ముష్కరులను చంపి మరీ మురళి నాయక్ వీరమరణం పొందినట్లు సమాచారం. సీనా నాయక్, జ్యోతిబాయ్ లకు మురళి నాయక్ ఏకైక సంతానం. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు సోమందే పల్లె మండలం కేంద్రంలోని విజ్ఞాన్ స్కూల్లో చదువుకున్నాడు. 2022 అగ్నివీర్ ద్వారా ఆర్మీ కి ఎంపికయ్యాడు. నాసిక్ , పంజాబ్ ల్లో పని చేశాడు. యుద్ధం కారణంగా జమ్మూ కశ్మీర్ కు బదిలీపై వెళ్లాడు. గురువారం భారత్ పై పాక్ సైనికులు కాల్పులకు తెగబడ్డారు. పాక్ సైనికులను తిప్పికొట్టే ప్రయత్నంలో మురళి నాయక్ ప్రాణాలు కోల్పోయారు. యుద్ధంలో మురళి నాయక్ వీరమరణంతో గోరంట్ల లో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. ముఖ్యంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున మురళి నాయక్ సొంత తండాకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రధానంగా గోరంట్ల మండల పరిధిలోని చుట్టుపక్కల తండావాసులు భారీగా మురళి నాయక్ తండ్రి శ్రీనివాస్ నాయక్ , తల్లి జ్యోతిబాయ్ లను పరామర్శించారు. ఈ సందర్భంగా తమ సొంత కుటుంబ సభ్యుడి ని కోల్పోయినట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆయన మృతదేహాన్ని ఢిల్లీకి పంపించారు.



శనివారం ఉదయం కల్లి తండాలో అంతిమ సంస్కారాలు నిర్వహించి .. అధికార లాంఛనాలతో తుది వీడ్కోలు పలుకుతారు.

**సీఎం.. మాజీ సీఎం సంతాపం..** భారత్ పాక్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భాగంగా గురువారం మురళి నాయక్ అనే ఆర్మీ జవాన్ (25 )మృతి చెందడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదే విధంగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి ఎస్. సవిత వీర జవాన్ స్వగ్రామం గోరంట్ల మండలం గడ్డం తండ పంచాయతీలోని కళ్ళీ తండాలో మురళి నాయక్ ఇంటిని సందర్శించి, వీర జవాన్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వీర జవాన్ తల్లిదండ్రులు శ్రీనివాస్ నాయక్ జ్యోతిబాయ్ లను పరామర్శించారు. అంతేకాకుండా తక్షణ సాయం కింద ఐదు లక్షలు చెక్కును అందజేశారు. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో వీర జవాన్ తల్లిదండ్రులను ఫోన్లో మాట్లాడించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు తల్లిదండ్రులను ఓదారుస్తూ మీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దీనికి ముందే మురళి నాయక్ స్వగృహాన్ని వైసీపీ జిల్లా అధ్యక్షురాలు కేవీ ఉషశ్రీ చరణ్ సందర్శించి తల్లిదండ్రులు జ్యోతివాయి శ్రీనివాస్ నాయకులను పరామర్శించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ హెూహన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ మీకు అండగా వైసీపీ ఉంటుందని త్వరలోనే మీ ఇంటికి వచ్చి మిమ్మల్ని పరామర్శిస్తానని అన్నారు.

**రాష్ట్రానికే గర్వకారణం : మంత్రి లోకేష్ ..** ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గడ్డంతాండ పంచాయతీ కల్లి తాండా గ్రామానికి చెందిన మురళి నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# జూలై 10న హంద్రీనీవా నీరు విడుదల

- పనుల పూర్తికి రూ. 3,873 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్ 1లో 1,98,000 ఎకరాలకు, ఫేజ్ 2లో 4,04,500 ఎకరాలకు సాగునీరు
- గత పాలకుల నిర్లక్ష్యంతో హంద్రీనీవా ప్రశ్నార్థకం-కూటమి ప్రభుత్వం వచ్చాక శరవేగంగా పనులు -సీఎం చంద్రబాబు
- ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎం
- దేశ రక్షణలో అసువులు బాసిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించిన సీఎం చంద్రబాబు



**ఉరవకొండ, మే 9 (వార్తాప్రభ) :** జూలై 10న హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీటిని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ఫేజ్ – 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఐదేళ్లు హంద్రీనీవా పనులు ఆగిపోయాయని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని అన్నారు. పోలవరం–బనకచర్ల పూర్తయితే సీమలో కరువు అనే మాట వినబడదని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందుతుందని అన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను క్షేత్రస్థాయిలో సీఎం పరిశీలించారు. అనంతరం చాయాపురంలో నిర్వహించిన ప్రజావేదికలో పాల్గొన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం చంద్రబాబు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు.

**సీమను రతనాలసీమ చేస్తానని ఆరోజే చెప్పా..** 1996, మార్చి 11వ తేదీన నేను ఉరవకొండ నియోజకవర్గంలో హంద్రినీవాకు శంకుస్థాపన చేశాను. మనందరి ప్రియతమ నేత ఎన్టీఆర్ కల హంద్రినీవా. ఆనాడు రాయలసీమకు నీరు లేదు. ఎడారిగా మారిపోతుందని అందరూ చేతులెత్తేశారు. అలాంటి పరిస్థితుల్లో నమ్మకం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. ఆనాడు కృష్ణా జలాలను బచావత్ అవార్డు ప్రకారం కేటాయించేవారు. మిగులు జలాలు వాడుకునే అవకాశం ఏపీకి ఉందని భావించిన ఎన్టీఆర్ హంద్రినీవా, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు తెచ్చి సీమ దశదిశా మార్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రి అయ్యాక సీమకు ఏం చేయాలో అన్నీ చేశాను. ఈ జిల్లాకు నేను ఎప్పుడు వచ్చినా ప్రత్యేకంగా ఈల సౌండ్ వస్తుంది. ప్రజలు పరుగెత్తుకొచ్చి జిందాబాద్ కొడతారు. ఈ జిల్లా రూపురేఖలు మార్చాలని నిర్ణయించాను. ఒకప్పుడు ఇక్కడ వేరుశెనగ పంటే వేసేవారు. పదేళ్లలో రెండేళ్లు మాత్రమే పంట వచ్చేది. నాయకులు నా దృష్టికి తెస్తే రైతులకు నష్ట పరిహారం ఇచ్చాం. నాకింకా గుర్తుంది. ఒకసారి కరువు వచ్చి మనుషులకు, పశువులకు నీరు లేదు. పశువుల కోసం చెరువుల దగ్గర క్యాంపులు పెట్టాం. కోస్తా నుంచి గడ్డి తెచ్చి పశువులను కాపాడాం. రాయలసీమ రాళ్ల సీమ అని చాలామంది అన్నారు. రతనాలసీమ చేస్తానని ఆరోజు చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో కూటమికి జిల్లా వాసులు పట్టం కట్టారు.

**చెప్పిన గంటలోనే జీవో ఇచ్చా..** నీరు ఉంటేనే ఏదైనా సాధ్యం . నీటి వనరుల కోసం హంద్రినీవాను వెడల్పు చేస్తానని చెప్పిన గంటలో జీవో ఇచ్చాను. అదే సమయంలో 37 శాతం పనులు పూర్తి చేశాను. 2014లో మేం గెలిచాక సీమ ప్రాజెకక్టులపై దృష్టి పెట్టాం. కియా పరిశ్రమను ఏపీకి రమ్మంటే నీళ్లు ఎక్కడున్నాయో చెప్పమన్నారు. ఆరు నెలల సమయం తీసుకుని గొల్లపల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఐదేళ్లలోనే కరువు జిల్లాకు కియా వచ్చేలా చేశాం. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టారా, ఒక్క రోడ్డుకైనా మట్టి వేశారా, గుంటలు పూడ్చారా, కాల్వల్లో గంప మట్టి తీశారా ... అలాంటి ప్రభుత్వాల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదు.

**మీలో ఆనందానికి హంద్రినీవానే కారణం..** 2014–19 మధ్యకాలంలో ఇక్కడ ఇరిగేషన్ కోసమే రూ. 70 వేల కోట్లు ఖర్చు చేశాం. ఒక్క రాయలసీమలోనే రూ. 12, 441 కోట్లు ఖర్చు చేశాం. హంద్రినీవాలో రూ. 4,200 కోట్లు ఖర్చు చేశాం. 10 మీటర్ల నుంచి 16. 5 మీటర్ల వెడల్పు చేశాం. 40 టీఎంసీ నీరు తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ సీజన్ లోనే పనులు పూర్తి చేస్తాం. 23 నుంచి 34 ప్యాకేజీలు పనులు పూర్తయ్యాయి.



గొల్లపల్లి, మడకశిర బ్రాంచ్ కెనాల్ పూర్తిచేశాం. చెర్లోపల్లి , జీడిపల్లి ప్రాజాక్టులు పూర్తిచేశాం. హంద్రీనీవా ప్రాజెక్టు కోసం 512 ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. మొత్తంగా 1040 మిషన్లు పనిచేస్తున్నాయి. మొన్నటి వరకూ పుట్టపర్తి చుట్టుపక్కల నీరు కనిపించేది కాదు. ఇప్పుడు ఎక్కడ చూసినా నీరు కనిపిస్తుంటే ఆనందంగా ఉంది. ఒకప్పుడు ఇక్కడి జనం దిగాలుగా ఉండేవారు. ఇప్పుడు హుషారుగా ఉన్నారు. నీరు అందడంతోనే మీలో ధైర్యం వచ్చింది. అందుకు హంద్రినీవానే కారణం.

**ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఎకరాకు సాగునీరు..**

ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్–1 కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఫేజ్–2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ నీటితో హార్టికల్చర్ పంటలు వేసుకుంటే రైతాంగం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఇజ్రాయిల్ దేశంలో అప్పట్లోనే మైక్రో ఇరిగేషన్ తో పంటలు పండించేవారు. ఈ విధానానికి దేశంలో మనమే మొదటిగా శ్రీకారం చుట్టాం. గత ఐదేళ్లలో డ్రిప్ , మైక్రో ఇరిగేషన్ పథకాలు ఇవ్వలేదు. దేశంలోనే 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇచ్చేది ఏపీ ప్రభుత్వమే . పోలవరం–బనకచర్ల పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. 2 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి సముద్రంలోకి పోతోంది. అందులో 300 టీఎంసీ నీరు మనం తెచ్చుకోగలిగితే రాష్ట్రమంతా సస్యశ్యామలం అవుతుంది. ప్రతి ఎకరాకు నీరు అందుతుంది. రైతులు బంగారం పడిస్తారు. ప్రాజెక్టు కోసం రూ. 81 వేల కోట్లు కావాలి. సంకల్పం ఉంటే అదే దారి చూపుతుంది. పోలవరం నుంచి బనకచర్ల వరకూ నీరు తెస్తే నా జీవితం సార్ధకమవుతుంది.

శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కుప్పం వరకూ హంద్రినీవా 770 కిలోమీటర్లు పొడవుంది. ఇది ఆసియాలోనే పొడవైనది.

**దేశాన్ని రక్షించే సమర్ధ నాయకుడు మోదీ..** దేశాన్ని రక్షించే శక్తి ప్రధాని మోదీకి ఉందని ఇటీవల అమరావతి సభలో నేను చెప్పాను. మనదేశం టెర్రరిజానికి వ్యతిరేకం. పహల్గామ్ ఘటనలో ఆడబిడ్డలు, పిల్లల ముందు మగవారిని కిరాతకంగా పొట్టనపెట్టుకున్నారు . తీవ్రవాదానికి ప్రపంచంలో చోటు లేదని ప్రధాని మోదీ చెప్పారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ తో టెర్రరిస్టులను హతం చేసింది. పాకిస్తాన్ మనపై దాడులు చేస్తూ కవ్వింపు చర్యలకు దిగుతోంది. దేశ రక్షణలో భాగంగా మన తెలుగుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధించింది. అతని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉంటాం. ఎందరో యువకులు రక్షణశాఖలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉండాలి. వారి పోరాటానికి మద్దతివ్వాలి. ప్రపంచంలో హింసకు తావులేదు. ప్రగతిలో పోటీ పడాలి. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలి కానీ సమస్యలు సృష్టించడం సరికాదు.

# వీర జవాన్ మురళీ కుటుంబానికి అండగా ఉంటాం...

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత • జవాన్ తల్లిదండ్రులకు పరామర్శ
- కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మురళీ బంధువులు • భావోద్వేగానికి గురైన కంటతడిపెట్టిన మంత్రి సవిత • సొంతంగా రూ.5 లక్షల అందజేత
- గోరంట్లలో మురళీ నాయక్ విగ్రహం ఏర్పాటు • పాకిస్తాన్ తో జరుగుతున్న ధర్మయుద్ధంలో మనదే గెలుపు : మంత్రి సవిత • వీర జవాన్ తల్లిదండ్రులను ఫోన్ లో పరామర్శించిన సీఎం చంద్రబాబు





**పెనుకొండ/గోరంట్ల,మే 9 (వార్తాప్రభ) :** ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లితాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామంలో మురళీ నాయక్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లి తాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. విషయం తెలుసుకున్న వెంటనే కల్లితాండ గ్రామానికి వెళ్లి మురళీ నాయక్ తల్లిదండ్రులను మంత్రి శుక్రవారం పరామర్శించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయిని చూసి మంత్రి భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. తేరుకున్నాక మురళీ నాయక్ తల్లిదండ్రులను ఓదార్చారు. ప్రభుత్వంతో పాటు దేశమంతా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. తమ ఏకైక బిడ్డ యుద్ధంలో వీర మరణం చెందడంతో మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయి కడుపు కోత వర్ణాతీతమన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ ను సూర్య చంద్రులు ఉన్నంత వరకూ గుర్తించుకుంటామన్నారు. మురళీ ప్రాణ త్యాగం వృథా కానివ్వబోమని, శత్రువును చిత్తుగా ఓడించి తీరుతామని తెలిపారు. పాకిస్తాన్ జరుగుతున్న ధర్మయుద్ధంలో కేంద్ర ప్రభుత్వానికి, సైనికులకు రాజకీయాలకతీతంటా అండగా ఉండాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**మురళీ నాయక్ విగ్రహం ఏర్పాటు..** ధర్మం కోసం జరుగుతున్న పోరాటంలో మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. వీర జవాన్ తల్లిదండ్రులు విషాదంలో ఉన్నా తమ బిడ్డ దేశం కోసం ప్రాణాలు అర్పించడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తాను కూడా సొంతంగా రూ.5 లక్షలు అందజేసినట్లు మంత్రి సవిత తెలిపారు. మురళీ నాయక్ ధైర్య సాహసాలు భవిష్యత్తు తరాలకు తెలియాలనే లక్ష్యంతో గోరంట్ల మండలం ప్రధాన సర్కిల్ లో ఆయన విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. మురళీ నాయక్ మృతదేహం శనివారం బెంగుళూరు నుంచి స్వగ్రామానికి వస్తుందని, ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు మురళీనాయక్ చిత్ర పటానికి మంత్రి సవిత నివాళులర్పించారు.

**ఫోన్లో సీఎం చంద్రబాబు పరామర్శ..** వీర జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులను సీఎం చంద్రబాబునాయుడు ఫోన్ లో పరామర్శించారు. మంత్రి సవిత ఫోన్ చేసి సీఎం చంద్రబాబుకు ఇవ్వగా, ఆయన మురళీ నాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. మురళీ ధైర్య సాహసాలను చూసి దేశం గర్విస్తోందని, ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# పెడన వైసీపీలో కొలువుల జాతర



**పెడన,మే 9 (వార్తాప్రభ) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మరో ముగ్గురు సీనియర్ నాయకులకు పదవులు దక్కాయి. నియోజకవర్గం సమన్వయకర్త ఉప్పాల రాము సిఫారసు మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీలలో ఈ నియామకాలు జరిగాయి. పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీల కార్యదర్శులు జాయింట్ సెక్రెటరీగా నియమించడం జరిగింది. వైఎస్సార్సీపీ పబ్లిసిటీ వింగ్ ప్రధాన కార్యదర్శిగా గూడూరు మాజీ జెడ్పిటిసి బూరగడ్డ శ్రీకుమార్ పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శిగా కృత్తివెన్ను మాజీ జెడ్పిటిసి పట్టపు నాగేశ్వరరావు మున్సిపల్ విభాగ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అతావుర్ రెహమాన్( కమాల్ ) నియమితులయ్యారు.

# కిషోరి బాలికలకు సమ్మర్ క్యాంపెయిన్



**పెడన,మే 9 (వార్తాప్రభ) :** సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు శుక్రవారం నాడు సమ్మర్ క్యాంపెయిన్ నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆరవ సచివాలయం పరిధిలో ని కిషోర్ ఈ బాలికలకు పలు అంశాలపై సిడిపిఓ సుముద్రవేణి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు బాలికల అక్రమరవాణా నివారణ చదువు వల్ల కలుగు ప్రయోజనాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కల్పవల్లి వివిధ విభాగాలకు సంబంధించిన ప్రతి నిధులు పాల్గొన్నారు.

# సచివాలయం - 2 లో కిషోరి వికాసం ప్రోగ్రాం..



**పెనుగంచిప్రోలు,మే 9 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా ఐ.సి.డి. సి .ప్రాజెక్టు చిల్లకల్లు సిడిపివో లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో శుక్రవారం పెనుగంచిప్రోలు సచివాలయం 2 లో కిషోరి వికాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి 11 టు 18 సంవత్సరాల కిషోర్ బాలికలను పిలిపించి బాల్య వివాహాల గురించి వివరించి మరియు ఆరోగ్య ప్రభావాలు గురించి వాళ్ళకి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలోనే పిల్లలతో కోకో డాన్స్ ప్రోగ్రాం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెస్ కే విజయ మరియు ఆశ వర్కర్లు, ఏఎన్ఎం , అంగన్వాడీ కార్య కర్తలు, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ రాణి, తల్లులు పాల్గొన్నారు.

# అన్నదానం కు 10 వేల 116/ విరాళం



**పెనుగంచిప్రోలు, మే 9 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు గంట సుబ్బారావు ధర్మపత్ని పద్మావతి దంపతులు ఆలపాడు గ్రామం చందూరు మండలం బాపట్ల జిల్లా వాస్తవ్యులు అన్నదాన పథకమునకు 10 116/ రూపాయలు నిత్య అన్నదానమునకు విరాళంగా శుక్రవారం ఇచ్చారు.అనంతరం వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శేషావస్త్రాలు బహుకరించి, తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి పై సమీక్షించిన ఎమ్మెల్యే కాగిత... వేణుగోపాలరావు



**పెడన,మే 9 (వార్తాప్రభ) :** పెడన పట్టణంలో ఉన్న హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి కోసం సుమారు రూ 5 కోట్లు అంచనాలు రూపొందించి ఎంపీ వల్లభనేని బాలశౌరి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కు అభివృద్ధి కమిటీ వినతిపత్రం గతంలో అందజేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీ పెద్దలు నిధులు సాధన కోసం జరుగుతున్న పురోగతిపై ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ గారితో సమీక్షించారు కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి కోసం త్వరలో నిధులు సాధన కోసం ఎంపీ తో కలిసి సాధిస్తామని కమిటీ వారికి తెలియజేశారు ఈ సమీక్షలో కట్టా హేమసుందరమూర్తి, ఊటుకూరి ప్రకాశరావు, బళ్ల ప్రసాద్,బొడ్డు దీక్షనాందుడు,చందన నారాయణరావు,వాసా సాంబశివరావు,తమ్మా భీమయ్య,యక్కల బసవా,పృథ్వీ వినోద్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎంపి పిఎంపి వైద్యులకు మంచి రోజులు రానున్నాయి...

● పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడనమే 9 (వార్తాప్రభ) :** ఆర్ఎంపి పిఎంపి వైద్యులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రానున్న రోజుల్లో మంచి జరుగుతుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. బేసిక్ హెల్త్ మెడికల్ ప్రొవైడర్స్ అసోసియేషన్ (బిహెచ్ఎంపిఏ) నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి లంక దాసరి ప్రసాదరావు సారధ్యంలో శుక్రవారం గూడూరు లో జరిగిన ప్రజాపదం కార్యక్రమంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని పై విధంగా అన్నారు. ఇటీవల శ్రీశైలం వద్ద జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్రంలో ఉన్న మూడు ఫెడరేషన్ల సుమారు 70 సంఘాలకు సంబంధించిన నాయకులు పాల్గొనగా ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు తొండెపు దశరథ జనార్ధన్ విచ్చేశారు. మూడు ఫెడరేషన్ నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సర్పంచ్ మండల ప్రజా పరిషత్ నాయకులకు శాసనసభ్యులకు విరివిగా వినతి పత్రాలు అందజేయాలని కోరారు. తద్వారా సమస్యను రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కు వివరించగా ఆర్ఎంపి పిఎంపి వైద్యులకు తాను బాసటగా ఉంటానని త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఎంపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందూరు ఉమాశంకర్ కోలా వెంకటేశ్వరరావు ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు సాగిరాజు ఉదయభాస్కరరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ గుదే నాగ చంద్రశేఖర్ బిహెచ్ఎంపిఏ నాయకులు పడవల మోహన్ త్రినాథ్ అబ్దుల్ మతిన్ గ్రామీణ వైద్యుల సంఘ నాయకులు బషీర్ భీమవరపు వెంకట సుబ్బారావు పలువురు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# కళాశాలను ఎంపిక చేసుకొనే ప్రతి విద్యార్థి ఆ కళాశాల ర్యాంకింగ్స్ గురించి తెలుసుకోవాలి - డా.కె.అప్పారావు

● మాక్ టెస్ట్ ఈ.ఏ.పి. సెట్ (MTEA-2025)లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు అందజేత







**మైలవరం,మే 9 (వార్తాప్రభ) :** కళాశాలను ఎంపిక చేసుకోవడంలో ప్రతి విద్యార్థి ఆ కళాశాలలకు ఉన్న ర్యాంకింగ్స్ (NBA ,NAAC NIRF etc.,) ఇతర సదుపాయాల ను దృష్టిలో ఉంచుకొని ఎంపిక చేసుకోవాలని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల అనగా మే 3, 4 తేదీలలో మాక్ టెస్ట్ ఈ.ఏ.పి. సెట్ (MTEA-2025) నిర్వహించడం జరిగింది.615 మంది విద్యార్థులు ఈ మాక్ టెస్ట్ కు హాజరు కాగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి 27 మంది విద్యార్థులకు శుక్రవారం రూ. 5.30 లక్షల నగదు మహుమతి తో పాటు ప్రశంసా పత్రాలను కళాశాల ప్రిన్సిపాల్, మాక్ టెస్ట్ ఈ.ఏ.పి. సెట్ కన్వీనర్స్ డా.బి.రమేష్ రెడ్డి, డా.డి వీరయ్య గారి చేతుల మీదుగా అందజేశా రు.ఈ సందర్భంగా కళాశాల లో ఏర్పాటుచేసిన బహుమతుల ప్రధానోత్సవ సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు మంచి సదుపాయాలున్న కళాశాలను ఎంపిక చేసుకోవాలన్నారు.తక్కువ టైం లో ఈ టెస్ట్ నిర్వహించడానికి కారకులైన కన్వీనర్స్ కు, అధ్యాపకులు ఎన్ .శ్రీనివాసరావు , ఎస్ .శ్రీనివాసరెడ్డి , స్టూడెంట్ కో ఆర్డినేటర్స్ ని అభినందించారు.వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ తల్లితండ్రులు పిల్లలతో ప్రేమగా ఉంటూ వాళ్ళు సాధించాలి అనుకున్న విషయా ల్లో అండగా ఉండాలన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి 27 మంది విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. డా.డి.వీరయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం వారు నిర్వహించే ఈ.ఏ.పి. సెట్ -2025లోసమయాన్ని ఎలా వినియోగించుకోవాలో,ఆన్లైన్ పరీక్ష ఎలా రాయా లో అవగాహన కల్పించటం ఈ మాక్ టెస్ట్ నిర్వహించడం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. పరీక్షా నిర్వహించటమే కాకుండా అందులో టాప్ 27 మంది విద్యార్థులకు నగదు బహుమతి ఇవ్వాలని ప్రోత్సహించిన కళాశాల యజమాన్యం కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో ఆరోగ్య కరమైన బిడ్డ : డాక్టర్ జ్యోత్స్న

● శ్రీ పద్మారామ్ ఎల్ ఎంఎఫ్ క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు





**కాకినాడ,మే 9 (వార్తాప్రభ) :** గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మిస్తారని డాక్టర్ జ్యోత్స్న అన్నారు. అసోసియేషన్ ఆఫ్ అల్లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కాకినాడ పద్మారామ్ ఎల్ ఎం ఎఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ వీరభద్రరావు అధ్యక్షతన స్థానిక రామారావు పేట కాకినాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సుమారు 40 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని వైస్ ప్రెసిడెంట్ కాకరపల్లి శ్రీనివాసరావు క్లబ్ ట్రెజరర్ కృష్ణవేణి సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జ్యోత్స్న అధ్యక్షతన సామూహిక సీమంతాల కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 106 జిల్లా గవర్నర్ పెంకే గోవిందరాజులు విశిష్ట అతిథులుగా ఇమీడియట్ పాస్టు డిస్టిక్ గవర్నర్,దక్షిణాది రాష్ట్రాల ట్రెజరర్ వనుం శ్రీనివాసరావు,డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ వై ఏ కిరణ్ కుమార్,జోన్ చైర్ పర్సన్ గవర్నర్ ఏరియా రేప్రిసెంట్ సిహెచ్.లక్ష్మీ నాగేంద్ర జోన్ చైర్ పర్సన్ ఆర్.బాలా త్రిపుర సుందరి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీబీ. సత్యనారాయణ క్లబ్ ట్రెజరర్ కృష్ణవేణి శ్రీదేవి ఫార్మసిస్టు రాంబాబు, డీఈవో రాజు,పి హెచ్ సి సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.ప్రాథమిక వైద్యాధికారి జ్యోత్స్న మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు అందరూ కూడా మంచి ఆహార నియమాలు పాటిస్తూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలి ముఖ్యంగా ఆకు కూరలు,పప్పు దినుసులు,పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. మాట్లాడుతూ ఎలాంటి కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసినందుకు చాలా ఆనందంగా ఉంది అని అన్నారు.ఎస్ఎంసి ట్రెజరర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అందరికీ సామూహిక సీమంతాలు కార్యక్రమం ఏర్పాటు చేసిన పద్మారావు అందరినీ అభినందించారు.జెడ్ సి బాలా త్రిపుర సుందరి మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటూ గర్భిణీ స్త్రీలు మంచి ఆహారం తీసుకుంటూ, ఆరోగ్యకరమైన పిల్లల్ని ప్రసవించాలన్నారు.

# శ్రీసిటీ-ఐఎఫ్ఎఫ్ పరిశ్రమ వితరణతో వడ్డిపాళెంలో కమ్యూనిటీ లైబ్రరీ ప్రారంభం






**తిరుపతి,మే 9 (వార్తాప్రభ) :** శ్రీసిటీలోని ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్ అండ్ ఫ్రాగ్నాన్సెస్ (ఐఎఫ్ఎఫ్) పరిశ్రమ యాజమాన్యం తమ సీఎస్ఆర్ చర్యల్లో భాగంగా రూరల్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్మెంట్ (రీడ్) సంస్థ భాగస్వామ్యంతో వరదయ్యపాళెం మండలం వడ్డిపాళెం గ్రామంలో కమ్యూనిటీ లైబ్రరీ & రిసోర్స్ సెంటర్ ను ఏర్పాటు చేసింది. ఐఎఫ్ఎఫ్ ఆపరేషన్స్ హెడ్ శరవణన్ అరుణాచలం, శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి దీనిని లాంఛనంగా ప్రారంభించారు. పిల్లలకు చదవడం, రాయడం వంటి నైపుణ్యాలతో పాటు, యువతి యువకులకు చేతివృత్తులలో శిక్షణ, ఆరోగ్య అవగాహన కల్పించడం కమ్యూనిటీ లైబ్రరీ &రిసోర్స్ సెంటర్ ముఖ్య ఉద్దేశ్యం. ఇందులో లైబ్రరీ, కంప్యూటర్ రూమ్, శిక్షణా హాల్ మరియు పిల్లలు, మహిళలకు ప్రత్యేక విభాగాలు ఉంటాయి. గ్రంథాలయంలో వివిధ పుస్తకాలతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, పోటీ పరీక్షలు, ఉన్నత విద్యకు అవసరమైన ఇ-కంటెంట్ కూడా అందుబాటులో ఉంటుంది. ఈ మేరకు రీడ్ ఇండియా బృంద సభ్యులు కమ్యూనిటీ లైబ్రరీ మరియు రిసోర్స్ సెంటర్ వలన ఒనగూరే ప్రయోజనాలను గ్రామస్థులకు వివరించారు.విద్య, కమ్యూనిటీ అభివృద్ధిని ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా కమ్యూనిటీ లైబ్రరీ ఏర్పాటుకు తమ సంస్థ ముందుకు వచ్చినట్లు శరవణన్ అరుణాచలం పేర్కొన్నారు. దీనిని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐఎఫ్ఎఫ్ పరిశ్రమ యాజమాన్యం సిఎస్ఆర్ చొరవను నిరీషా సన్నారెడ్డి అభినందించారు. వడ్డిపాళెం మరియు పరిసర గ్రామస్థులు, ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, దీని నుండి మంచి ఫలితాలను పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐఎఫ్ఎఫ్ ఫ్యాక్టరీ మేనేజర్ శరవణన్ బాలసుబ్రమణ్యం, ఫ్రాగ్నాన్సె హెడ్ రాజశేఖర్ మణి, హెచ్ ఆర్ హెడ్ అరుణ్ కుమార్, అడ్మిన్ హెడ్ వెంకట భాస్కర్, సిఎస్ఆర్ హెడ్ కార్తీక్ పళని, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్, వడ్డిపాళెం మరియు పరిసర గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సానా ప్రజా దర్బారుకు అనూహ్య స్పందన



**కాకినాడ,మే 9 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతివారం నిర్వహించే ప్రజా దర్బారును ఈ వారం శుక్రవారం నిర్వహించారు.ఈ ప్రజా దర్బారుకు కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం సంబంధించి వచ్చిన ప్రతి అర్జీని ఎప్పటికప్పుడు వెంట వెంటనే పరిష్కరించేందుకు సానా కార్యాలయంలో ఉన్న సిబ్బందితో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు,మాజీ జెడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా,అరిగల్ శ్రీనివాస్ (బున్ని), వేటు కూరి నాగమణి, చింతపల్లి అర్జున్,యల్ల రాజా,తలాటం హరీష్, న్యూటన్ ఆనంద్, ఈ ప్రజా దర్బారులో పాల్గొని వెను వెంటనే సమస్యలు పరిష్కరించే అర్జీదారులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో సాన సతీష్ ఫౌండేషన్ ద్వారా తలాటం హరీష్ డీఎస్సీ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కార్యాలయ సిబ్బంది మేకా లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శప్రాయులు మల్లాడి శివరామ నాయకర్



**కాకినాడ,మే 9 (వార్తాప్రభ) :** ఎం.ఎస్.ఎన్ చారిటీస్ మాజీ చైర్మన్ మల్లాడి శివరామ్ నాయకర్ ,వర్ధంతి సందర్భంగా, ఎం.ఎస్.ఎన్ చారిటీస్ కార్యనిర్వాహణాధికారి ,అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "శివ రామ నాయకర్ సంస్థ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేసిన మంచి మనిషి. వారి జీవితం శాశ్వత సందేశం.వారి ఆలోచనలు,విలువలు సంస్థ ధ్యేయాన్ని నిరంతరం ముందుకు నడిపిస్తూనే ఉంటాయి," అని పేర్కొన్నారు.సేవా ధర్మాన్ని జీవిత లక్ష్యంగా మలచుకున్న మల్లాడి శివరామ నాయకర్ అందరికీ ఆదర్శంగా నిలిచారు. నాయకత్వంలో నిగ్రహం, నిస్వార్థ సేవలో అపారమైన నిబద్ధత ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించాయి.వారి సేవలను స్మరించుకుంటూ, ఎం.ఎస్.ఎన్ చారిటీస్ సిబ్బంది తమ శ్రద్ధాంజలిని ఘటించారు.

# బాల్యవివాహాల పై అవగాహన సదస్సు



**పెనుగంచిప్రోలు, మే 9 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామంలో సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమంలో భాగంగా 11 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలలో బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన సద్ద స్సు నిర్వహించడం జరిగింది,చిన్న వయసులో వివాహం జరగటం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కిషోరి బాలికలకు ఆటపాటలు ఎస్సై రైటింగ్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశాలు ఎంఎస్కేలు అంగన్వాడీ టీచర్స్ మరియు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# గిద్దలూరు యాదవ కుటుంబ సభ్యుల చే శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు విరాళం అందజేత.



**గిద్దలూరు,మే 9 (వార్తాప్రభ) :** శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బ్రహ్మంగారి మఠం నందు స్థాపించిన యాదవ సంఘం వారికి గిద్దలూరు మరియు పరిసర ప్రాంత యాదవ కుటుంబీకులు అందరూ తమ వంతుగా విరాళాలను సేకరించి బ్రహ్మోత్సవాలలో బ్రహ్మంగారి మఠంకు వెళ్లి సేకరించిన విరాళాలు 26,000(అక్షరాల 26 వేల రూపాయలు) మొత్తమును రాష్ట్ర యాదవ సంఘం నాయకులు ఒబిలిపోయిన వెంకటయ్య యాదవ్ , గిద్దలూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఈ పి గంగయ్య యాదవ్, రిటైర్డ్ ప్రిన్సిపల్ నంద్యాల శ్రీనివాసులు యాదవ్, హెడ్మాస్టర్ చెల్లా రమేష్ యాదవ్ మరియు టీచర్ ఎం గురవయ్య యాదవ్ యాదవ సంఘం అన్నదాన సత్రం పెద్దలకు అందించడం జరిగినది.



శ్రీ ముత్యాలమ్మ తల్లి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి దగ్గర ఈ రోజు ఉదయం 12గంటలకు చలివేంద్రం మరియు మజ్జిగ పంపిణి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులు గా కృష్ణ గ్యాస్ట్రో లివర్ సెంటర్ డాక్టర్ దీప్తి మరియు డైనమిక్ అడ్వకేట్ బత్తుల వెంకటేశ్వర్లు లు మరియు అధ్యక్షులు బుర్ర వెంకన్న, సెక్రెటరీ భంగి యాదయ్య, కోశాధికారి నిమ్మల కుమార్ తదితరులు పాల్గొన్న చిత్రం

**-విజయవాడ,మే 9 (వార్తాప్రభ) :**

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

**ఇదొక సువర్ణ అవకాశం**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కలెక్టరేట్,తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్‌సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు లిజిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఆసక్తి గల అర్హులైనఅభ్యర్థులు.. తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని...ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు

**అభ్యర్థుల అర్హతలు** ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతోఐటీఐ (డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్)డిప్లొమా (సివిల్)బి.టెక్ (సివిల్)లేదా ఇతర సమానమైన అర్హత

**దరఖాస్తు విధానం** దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025 మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100/- చెల్లించి పొందవచ్చు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే)

**ఫీజు వివరాలు** ఒసి అభ్యర్థులకు రూ.10,000/-బిసి అభ్యర్థులకు రూ.5,000/-ఎస్సి,ఎస్టి అభ్యర్థులకు రూ.2,500/-లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని... అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని అట్టి ప్రకటన లో కలెక్టర్ పేర్కొన్నారు

# మహిళా ఆర్థికాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ మే 9 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళా పొదుపు సంఘాల సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గండిమైసమ్మ పొదుపు సంఘం నకు 20 లక్షలు, సరోజిని మహిళా పొదుపు సంఘం నకు 18 లక్షలు, తిరుపతి పొదుపు సంఘం నకు 17 లక్షల రూపాయల చొప్పున మంజూరైన రుణ పత్రాలను ఎమ్మెల్యే పొదుపు సంఘం సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యమని, మహిళా పొదుపు సంఘాల సభ్యులు అందరూ ఐకమత్యంతో ఉండి కుటీర పరిశ్రమలను ఏర్పాటుచేసి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. తద్వారా వారి కుటుంబాలే కాక, రాష్ట్రం, దేశం ఆర్థికాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, పొదుపు సంఘాల సభ్యులు ఎం.పద్మ, అపర్ణ, దుర్గా దేవి, అంజలి, అన్నపూర్ణ, ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ సంక్షేమ అధికారుల బాధ్యతతో నిర్వహించాలి

***జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఖాజా నజీమ్ అలీ అప్సర్***



**హైదరాబాద్ మే 9 (వార్తాప్రభ) :** నాగర్ కర్నూల్ జిల్లాలోని నూతనంగా గృహ సంక్షేమ అధికారి నియమించబడిన పత్రాలు అందజేసి నూతనంగా బాధ్యత చేపట్టిన అధికారులకు జిల్లా అధికారి అభినందన తెలుపుతూ వారి యొక్క బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఆయన కోరారు. విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వసతి గృహ సంక్షేమ అధికారుల పాత్ర ప్రముఖమైనదని నాగర్ కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల అభి వృద్ధి అధికారి ఖాజ నజీమ్ అలీ అప్సర్ అన్నారు. గురువారం హైదరాబాదు లో తెలంగాణా రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ. శ్రీధర్, కమిషనర్ బాల మాయాదేవి చేతుల మీదుగా జి. వెంకట తిలక్ నియామక పత్రాలు అందుకున్న హాస్టల్ వెల్ఫేర్ అధికారులుగా అందుకున్న అభ్యర్థులు నాగర్ కర్నూల్ జిల్లాలో తమ విధులలో చేరుతున్న సందర్భంగా వారిని అభినందించారు. నియమితులైన అధికారులు శిక్షణ అనంతరం చక్కగా విధులు నిర్వర్తించాలని, భావితరానికి విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగిన విద్యార్థులను తీర్చి దిద్దే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు సంక్షేమ అధికారికి ఉంటుందని ఆయన అన్నారు.

# నాలా విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం.

***28 కోట్ల 45 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఓపెన్ డ్రైవ్, సైడ్ వాల్స్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ "రాగం"***



**శేరిలింగంపల్లి,మే 9 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ ఎన్ డి పి అండర్ హెచ్-సిటీ లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సిసి బెడ్,సైడ్ వాల్స్ నిర్మాణం పనులను సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు.ఆర్ సిసి బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు.పనుల్లో జాప్యం జరగకుండా స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట్ రమణ,డిప్యూటీ సిటీ ప్లానర్ తులసిరామ్,ఎస్ఎన్డిపి జిహెచ్ఎంసీ డిఈ దీరజ్,ఎఈ యుగేందర్,టీపిఎస్ జీషన్ కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్,సాయి,రమేష్,శశి, పాములేటి యాదవ్,వంశీ, హరీష్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛని హరిస్తే ఊరుకోం..

**-సోదాలను ముక్తకంఠంతో ఖండన. -జర్నలిస్టులు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్ల కార్డులతో నిరసన, ప్రదర్శన.**






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం: పత్రికా స్వేచ్ఛను హరిస్తూ, ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తూ సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి నివాసములో ఎలాంటి అనుమతులు లేకుండా పోలీసులు రాజకీయ ఒత్తిళ్లతో సోదాలను నిర్వహించడాన్ని నిరసిస్తూ పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ నుండి విలేకరులు అన్ని జర్నలిస్ట్ యూనియన్లు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. తొలుత పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేస్తూ, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి నివాసానికి పోలీసులు వెళ్లి సోదాలు చేయడం హేయమైన చర్య అని, ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అభివర్ణించారు. ఏపీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించాలని చూస్తుందని, అన్ని వర్గాల వారు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న పత్రిక స్వేచ్ఛను ఎవరు అడ్డుకోలేరని, అడ్డుకున్న వారంతా చరిత్రలో లేకుండా పోయారని విమర్శించారు. పోలీసులతో సోదాలు చేయించి భయపెట్టాలని చూస్తే అవివేకమే అవుతుందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తున్న పత్రికా స్వేచ్ఛను ఎవరు అడ్డుకోలేరన్నారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్లో ఉన్న అమరవీరుల స్థూపం వరకు భారీగా ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద విలేకరులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థాపర్లు తాండ్ర కృష్ణ గోవింద్, రాజేందర్, లక్ష్మణ్, డి వెంకటేశ్వర్లు, షఫీ, అశోక్, కురుమిళ్ళ శంకర్, సూరి, ఉదయ్, ఆదాబ్ శ్రీనివాస్, ఈశ్వర్, జర్నలిస్టు సంఘాల నాయకులు కల్లోజీ శ్రీనివాస్, రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఎర్ర కామేష్, గౌని నాగేశ్వరరావు, అంతోటి నాగేశ్వరరావు, కోటా శివశంకర్, వాసం రామకృష్ణ దొర, జర్నలిస్టులు జూనుమల రమేష్, వాసాల శేఖర్, కృష్ణ రావు, రాము, అంతడుపుల శేఖర్, సాయి, తారక్, వీరు, ప్రవీణ్, రేశ్వంత్, రవి, అఫ్జల్, సుధాకర్, మహేష్ కుమార్, సూరి, మురళి, బుపేష్, సతీష్, శంకర్, రవీందర్, బాలాజీ, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ కు మద్ధతుగా రాష్ట్ర సచివాలయ ఉద్యోగులు సంఘీభావ ర్యాలీ



**అమరావతి: మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత త్రివిధ ధళాల సారధ్యంలో చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'కు మద్దత్తుగా శుక్రవారం అమరావతి రాష్ట్ర సచివాలయంలో వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు,పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు.సచివాయం మొదటి భవనం నుండి ప్రధాన గేటు వరకూ ఈసంఘీభావ ర్యాలీ నిర్వహించారు.జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన పహల్గామ్ లో గత నెలలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ పరిధిలోని పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు మన దేశానికి చెందిన 26మంది అమాయక పర్యాటకులను అతికిరాతకంగా కాల్చిచంపిన నేపథ్యంలో దానికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం త్రివిద దళాల సంయుక్త ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ చేపట్టి సుమారు 100 మందికి పైగా ఉగ్రవాదులను వారి స్థావరాలను నేలమట్టం చేయడం జరిగింది. ఆతదుపరి భారత్-పాకిస్థాన్ ల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పాక్ కవ్వింపు చర్యలను మన దేశ త్రివిద దళాలకు చెందిన సైనికులు గత నాలుగు రోజులుగా పెద్దఎత్తున సమర్ధవంతంగా తిప్పి కొట్టడం జరుగుతోంది. భారతదేశ త్రివిద దళాల పోరాటానికి సంఘీభావంగా రాష్ట్ర సచివాలయ అధికారులు, ఉద్యోగులు 'జయహో ఆపరేషన్ సింధూర్,జై జవాన్,జై భారత్,భారత్ మాతాకి జై' వంటి నివాదాలతో ర్యాలీ నిర్వహించారు.అంతేగాక పాక్ కాల్పుల్లో అమరుడైన రాష్ట్రానికి చెందిన 'అగ్నివీర్ మురళీ నాయక్ అమర్ రహే' అంటూ ఉద్యోగులు పెద్దఎత్తున నినదించారు.అంతేగాక ఉగ్రవాదులను పూర్తిగా తుదిముట్టించేందుకు భారత త్రివిద సైనిక దళాలు పాక్ కవ్వింపు చర్యలను తిప్పికొట్టేందుకు అహర్నిశం పాటుపడుతున్న కృషికి దేశం యావత్తు వారి వెంట నిలిచింది.అందుకు అనుగుణంగా రాష్ట్ర సచివాలయ అధికారులు, ఉద్యోగులు,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున ఈర్యాలీలో పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**- ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి - స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక సాధికారత దిశగా అడుగేయాలి - ఇప్పటికే విజయ పథంలో పయనిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరైన స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక సాధికారత దిశగా అడుగులేస్తూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.శుక్రవారం ఎన్‌టీఆర్ జిల్లా డీఆర్‌డీఏ, మెప్మా ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల స్వయం సహాయక సంఘాలకు చెందిన 70 మంది మహిళలు కృష్ణా జిల్లా, సూరంపల్లిలోని అసోసియేషన్ ఆఫ్ లేడీ ఆంత్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏఎల్ఈఏపీ) పారిశ్రామిక ఎస్టేట్‌ను సందర్శించారు. వీరిలో ఇప్పటికే యూనిట్లు ప్రారంభించి నడుపుతున్న వారితో పాటు భవిష్యత్తులో పరిశ్రమలను స్థాపించాలనుకునే మహిళలు ఉన్నారు. ఏఎల్ఈఏపీ చేయూతతో ప్రారంభమైన పారిశ్రామిక యూనిట్ల యజమానులతో మహిళలకు అవగాహన కల్పించారు. శ్రీకాంత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ శ్యామలాంబ ఫుడ్ ప్రొడక్ట్స్, శ్రీ సహస్ర ఇండస్ట్రీస్, హెచ్‌వీ ఆగ్రో టెక్, కోనా ఫుడ్స్, గ్రామీణ, రమ్య గార్మెంట్స్ తదితర యూనిట్ల యజమానులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఒక వ్యాపారాన్ని ప్రారంభించడానికి ముందస్తు సన్నద్ధత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వనరుల సమీకరణ, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, నైపుణ్య శిక్షణ, సాంకేతిక మద్దతు, సంప్రదాయ, అధునాతన మార్కెటింగ్ సౌకర్యాలు, ఈ-మార్కెటింగ్ తదితరాలపై స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించారు. పారిశ్రామిక యూనిట్ నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, వాటిని ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు తదితరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో ప్రభుత్వం ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని ముందుకు తీసుకెళ్తోందని.. స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించేందుకు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పారిశ్రామికవేత్తగా ఎదిగి తనతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పం, ఆలోచనకు ఆశయం తోడైతే విజయవంతంగా ముందుకెళ్లొచ్చని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలు ఇప్పటికే విజయవంతంగా పారిశ్రామిక యూనిట్లను నిర్వహిస్తున్న మహిళా పారిశ్రామికవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని, జీవనోపాధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, ఏఎల్ఈఏపీ-విజయవాడ ఛైర్‌పర్సన్ కె.కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## వైభవోపేతంగా సాయికుమార్, సౌమ్యశ్రీ ల వివాహ మహోత్సవం

**వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్, రామకృష్ణ**



**కుత్బుల్లాపూర్ మే 9 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పల్లె వెలుగు తెలుగు దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఎన్ చారి కనిష్ఠ పుత్రుడు మాజోజు సాయికుమార్, వలబోజు బ్రహ్మచారి, పుష్పలత ఏకైక పుత్రిక సౌమ్యశ్రీ ల వివాహం కొత్తపేట్ లోని రాజధాని కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రామకృష్ణ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం (టీజేయు) అధ్యక్షులు బొల్లమల్ల నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి ఎర్రోజు సత్యం, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎల్లారెడ్డి, బైరోజు కిషోర్, పర్వేజ్ అహ్మద్, తేజోమూర్తి, నవీన్, సంజీవరెడ్డి, విష్ణు, బైరోజు మహేష్, తోట సూర్య, సోహెల్ అహ్మద్, పొలంపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి బీసీ, దళిత సంఘాల మద్దతు



**జవహర్ నగర్, మే, 09:(వార్తా ప్రభ)** దళిత సంఘర్షణ సమితి మరియు బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యం లో.. మేడ్చల్ నియోజకవర్గం, జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని సందర్శించడం జరిగింది. విగ్రహ ప్రతిష్టాపకులు కాయిత రాజు యాదవ్, మాట్లాడుతూ.. జవహర్ నగర్ మున్సిపల్ అధికారులు మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు రాత్రి ఒంటిగంటకు పోలీస్ బందబస్తుతో జెసిబి సహాయంతా పూలే విగ్రహాన్ని తొలగించేందుకు ప్రయత్నించారు. పూలే అభిమానులు అడ్డుకొని నిష్క్రమణను నిలిపివేశారు. ఈ సందర్భంగా నల్ల రాధకృష్ణ (డి ఎస్ ఎస్ నేషనల్ కోఆర్డినేటర్ ) మాట్లాడుతూ.. జవహర్ నగర్లో ఉన్న అన్ని విగ్రహాలకు లేని పర్మిషన్ నిబంధాలు ఒక్కపూలే విగ్రహానికి ఎందుకు అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కనుకుంట్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ... పూలే విగ్రహాన్ని తొలగించాలని చూస్తే బీసీ సంఘాలతొ పెద్దఎత్తున రాష్ట్ర స్థాయిలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. జవహర్ నగర్ లోని బీసీ మరియు దళిత సంఘాలు పూలే విగ్రహ పరిరక్షణకు పాటుపడాలని పిలుపు నిచ్చారు. వీరితో పాటుగా డి ఎస్ ఎస్ నాయకులు హెచ్. విష్ణు, పెగడ వాసు, తదితరు లు పాల్గొన్నారు.

## మే 27న జరిగే ఆటో ఆకలి కేకల మహాసభను విజయవంతం చేయండి



**తొర్రూర్ మే 9 (వార్తా ప్రభ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న హైదరాబాదులో తలపెట్టిన ఆటో ఆకలికేకల మహాసభను ఆటో కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ పిలుపునిచ్చారు. శు క్రవారం ఈ మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ తొర్రూర్ మండలంలోని లోకల్ ఆటోలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయామని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకానికి ప్రత్యామ్నాయంగా ఏడాదికి ఆటో కార్మికునికి 12000 ఇస్తానని చెప్పి ప్రభుత్వం మాట మార్చింది అన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే, ఆటో వాళ్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ టౌన్ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్. గొల్లపల్లి నరేష్ గుండాల రంజిత్..సదానందం మంగళపల్లి ప్రతాప్. మల్లేష్.. యాకన్న. . వెంకన్న. మల్లేష్. యాకయ్య . కుమార్. భద్రయ్య. రాజు. రామ్మూర్తి. వెంకటేష్. ఉపేందర్. కృష్ణ. తదితరులు పాల్గొన్నారు

# దేశంలో రెండు ప్రధాన నగరాలను నిర్మించి, అభివృద్ధి చేసిన ఘనత
# ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సొంతం

● విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ● ఆనాడు హైదరాబాద్ సైబర్‌సిటీ...ఆంధ్రప్రదేశ్ లో నేడు అమరావతి ● 3వ డివిజన్‌లో 9 నెలల పాలనలో రూ.9 కోట్లతో అభివృద్ధి పనులు ● 3వ డివిజన్‌లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనతో పాటుగా సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్‌లో సైబర్ సీటిని నిర్మాణం చేసి అభివృద్ధి చేసినట్లుగానే నేడు ఆంధ్రప్రదేశ్‌లో అమరావతిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి చేయనున్నారని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్పష్టం చేశారు. దేశంలో రెండు ప్రధాన నగరాలను అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికే దక్కుతుందిన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని, 3వ డివిజన్‌లో శుక్రవారం పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికులతో వారు స్వయంగా మాట్లాడి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డివిజన్లోని పలు రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనులను, నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాద్ మాట్లాడుతూ రాజధాని అమరావతి నగరానికి ముఖద్వారం అయిన విజయవాడ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమతో చెప్పారని తెలిపారు. విజయవాడ నగరం అభివృద్ధి చేయడానికి ఎన్ని వేల కోట్లు అయినా మంజూరు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారన్నారు. నగరంలో ఏవిధమైన నిర్మాణాలు చేయాలనే విషయాలను అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించుకుని డీపీఆర్ సిద్ధం చేసుకుని వస్తే అందుకు అవసరమైన నిధులను తాను మంజూరు చేస్తానని సీఎం చెప్పారని తెలిపారు. అధికారులతో ప్రజాప్రతినిధులందరం సమావేశం అయ్యామని, అధికారులందరూ డీపీఆర్ సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారని వెల్లడించారు. త్వరలోనే డీపీఆర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. అమరావతిలో ప్రస్తుతం 15 వేల మంది కార్మికులు పనులు చేస్తున్నారని, మరో రెండు నెలల వ్యవధిలో 30 వేల మంది కార్మికులు ఒకే సారి అమరావతిలో పనులు చేస్తారని చెప్పారు.





30 వేల మందితో అమరావతిలో పనులు చేయడం కూడా ఒక రికార్డు అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే అమరావతి నిర్మాణం పూర్తి అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నదులు అనుసంధానం అని దేశంలో ఇప్పుడు మాట్లాడుకుంటున్నారని, అయితే 2014వ సంవత్సరంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గోదావరి నీటిని ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీపట్నం దగ్గర కృష్ణానదిలో కలిపి నదుల అనుసంధానాన్ని చేశారని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ మూడో డివిజన్‌ను 2014వ సంవత్సరం నుంచి ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా నిధులు కేటాయించి డివిజన్‌లో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. 3వ డివిజన్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల వ్యవధిలోనే రూ.9 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేశామని, త్వరలోనే డివిజన్‌లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మన నియోజకవర్గ పరిధిలోకి రాకపోయినా కలెక్టర్‌తో మాట్లాడి నిడమానూరు, ఎనికేపాడు, బల్లెం వారి వీధిల రహదారుల విస్తరణ, అభివృద్ధిపై చర్చించి అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కలెక్టర్, మంత్రి నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్లతో సమావేశమై రహదారుల నిర్మాణాన్ని చేస్తున్నామన్నారు. గుంటతిప్ప డ్రైయిన్ సమస్యను పరిష్కరించడానికి 2014వ సంవత్సరంలోనే పనులు చేపట్టామని, కొంత పనులు జరిగిన తర్వాత 2019 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ఆ డ్రైయిన్ పనులను కొనసాగించలేదన్నారు. ఇప్పుడు మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి మళ్ళీ ఆ డ్రైయిన్ పనులను ప్రారంభిస్తామన్నారు. విజయవాడ అభివృద్ధికి ఈ డివిజన్ కేంద్ర బిందువు అవుతుందన్నారు. రానున్న కాలంలో ఈ డివిజన్‌లోని ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరిస్తామని, ఇక ఈ డివిజన్‌లో సమస్యలు లేవు అని డివిజన్ వాసులు చెప్పేలా చేస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో బొప్పన భవకుమార్, తుమాటి ప్రేమ్‌నాథ్, గద్దె క్రాంతికుమార్, కార్పోరేటర్లు ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, జాస్తి సాంబశివరావు, తాడి బాబూరావు, గద్దె రమేష్, తాడి సుబ్బారావు, నారాయణరావు, సీతారామయ్య, రాజనాల సురేష్, కృష్ణప్రసాద్, యలమంచిలి యలమందరావు, గుళ్ళపల్లి నారాయణరావు, గుత్తికొండ కృష్ణమోహన్, బండి కోమలి, కార్పోరేషన్ ఈఈ సామ్రాజ్యం, ఏఈ.దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలోని ట్రాఫిక్ సమస్య పరిస్కారాలపై సమీక్ష

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యాన చంద్ర శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో ట్రాఫిక్ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు, పట్టణ ప్రణాళిక శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.ట్రాఫిక్ సమస్యలు, రహదారి కిక్కిరిసిన ప్రాంతాలు, అవరోధాలపై చర్చించారు. నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపర్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ (ఏడీసీపీ) ప్రసన్న కుమార్, సీఐ ఉమా మహేశ్వరరావు, సీఐ సత్య రమేష్, వీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డీసీపీ చంద్ర బోస్, ఏసీపీ మోహన్ బాబు పాల్గొన్నారు.

## బాలికలు స్వయం శక్తితో ఎదగాలి



**ఇబ్రహీంపట్నం మే 09(వార్తా ప్రభ ప్రతినిధి):**వేసవిలో 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాలికలకు కిషోర్ వికాసం 2.0 పేరుతో వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. మే 2 నుండి ప్రారంభమైన తరగతులు మే 10 వరకు జరుగుతాయి. అందులో భాగంగా శుక్రవారం నాడు ఇబ్రహీంపట్నం గాజులు పేటలో నిర్వహించిన తరగతిలో సిడిపిఓ పుష్పలత మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు శారీరకంగా మానసికంగా అనర్ధాలు కలిగిస్తాయని, అంతేకాకుండా చట్టరీత్యా నేరమని బాలికలకు వివరించారు. బాలికలు బాగా చదివి స్వయం శక్తితో ఎదిగి తమ కాళ్లపై తాము నిలబడాలని, వారి భవిష్యత్తుకు వారే పునాదులు వేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మాధవి,ఐసిపిఎస్ దుర్గాప్రసాద్, ఏఎన్ఎం పరమ జ్యోతి, ఎమ్మెస్ కే పావని, అంగన్వాడి కార్యకర్తలు శివలీల, అచ్చమ్మ, ధనలక్ష్మి, ఆశా కార్యకర్తలు పిల్లలు పాల్గొన్నారు.

## రేపు (11న) ఎస్ .హెచ్.ఓ.లో "ఆర్థోపెడిక్ ఉచిత వైద్య శిబిరం "

**గుంటూరు టౌన్‌మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినెల రెండవ ఆదివారం "స్పెషలిస్టులతో ఉచితవైద్య శిబిరాల "లో భాగంగా మే నెల రెండో ఆదివారం 11వ తేదీ ఆర్థోపెడిక్ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి .సేవకుమార్ ,పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు 2/1 బ్రాడీపేట లోని ఎస్ . హెచ్. ఓ భవనంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పి. సీతారాం ప్రసాద్ పాల్గొంటారన్నారు. ఈ శిబిరానికి ముందు ఎముకలు, కీళ్లనొప్పులు, మోకాళ్ళ నొప్పులు ,సర్వైకల్ స్పాండిలైటిస్ ,బ్యాక్ కేక్ (నడుం నొప్పి) ఆస్టియోపోరోసిస్ ,విటమిన్ డి లోప సమస్యలు, మధుమేహ బాధితులలో భుజాల నొప్పులు తదితర అంశాలపై శాస్త్రీయ అవగాహన సభ ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఎస్ . హెచ్ .ఓ . హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, వ్యవస్థాపకులు డాక్టర్ టీ సేవ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## ఎఫ్ఎస్ఎస్ నుంచి 16 మంది విద్యార్థులు అర్హత - విజయ్ కుమార్



**రెడ్డిగూడెం మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి):**శుక్రవారం నాడు విడుదలైన గురుకుల పాఠశాలల్లో 5 వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆఫ్ ఫ్రీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన వారు 18 మంది విద్యార్థులు అర్హత మార్కులు సాధించారని ఆ సంస్థ అధ్యక్షుడు విజయ్ కుమార్ చాట్ల తెలిపారు. రెడ్డిగూడెం మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చి ఉచిత శిక్షణ పొందిన 25 మంది విద్యార్థుల్లో మొదటి జాబితాలోనే సీటు పొందేందుకు 18 మంది అర్హత సాధించారని, మిగతా వారు కూడా ఖచ్చితంగా సీటు పొందుతారని ఆశాభావం వ్యక్తంచేశారు. దాతల సహకారంతో సి యస్ ఐ కాంపౌండ్ లో ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేసి, మూడు నెలల పాటు తమ సంస్థ ద్వారా ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాకుండా నాలుగు మోడల్ పరీక్షలు నిర్వహించి, విద్యార్థులకు ఒత్తిడి లేకుండా శిక్షణ ఇచ్చామని తెలిపారు. మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్ అండ్ బీకి సచివాలయాల అసిస్టెంట్ ఇంజినీర్లు

**అమరావతి, మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి):** సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని 304 మంది అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ)లను రోడ్డు, భవనాల శాఖ (ఖీడః) ఉపయోగించుకోవడానికి సీఎం చంద్రబాబు అనుమతించారు. రూ.3200 కోట్లతో రహదారి విస్తరణ, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టనున్న నేపథ్యంలో ఇంజినీర్ల కొరత తీవ్రంగా ఉందని ఉన్నతాధికారులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దాంతో సచివాలయ ఇంజినీరింగ్ సిబ్బందిని వినియోగించుకోవాలని సూచించారు.

## నూరు శాతం సౌర శక్తి గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**ఎంపిక చేసిన గ్రామాలలో పీఎం సూర్య ఘర్ మేళాను విజయవంతంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్**



**మచిలీపట్నం మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలను నూరు శాతం సౌర శక్తి గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథక పురోగతిపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, బ్యాంకర్లు తదితర అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గృహాలపై సౌర శక్తి ఫలకాల ఏర్పాటుతో సొంతంగా వినియోగదారులే విద్యుత్తు ఉత్పత్తి చేసుకోవచ్చని, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ పొందడమేకాక, బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. దీనికి వివిధ బ్యాంకులు ఋణ సౌకర్యం కల్పిస్తున్నాయని తెలిపారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, విద్యుత్ శాఖ అధికారులతో పాటు మండల ప్రత్యేక అధికారులు గ్రామాలలోని ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో సౌర శక్తి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దే క్రమంలో ఎంచుకున్న గ్రామాలలో రేపు శనివారం 8 మండలాల్లోని ఆయా గ్రామాలలో పీఎం సూర్య ఘర్ మేళాను విజయవంతంగా నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. మచిలీపట్నం మండలంలో చిన్నాపురం గ్రామం, కోడూరు మండలంలో ఆర్ వీ పల్లి, పెడన మండలంలో నందమూరు, ఉంగుటూరు మండలంలో ఆత్కూరు, బాపులపాడు మండలంలో వేలేరు, పెదపారుపూడి మండలంలో వెంట్రప్రగడ, కంకిపాడు మండలంలో కే ఎస్ ఎన్ పాలెం, చల్లపల్లి మండలంలోని యార్లగడ్డ గ్రామంలో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయం లేదా పాఠశాల ఆవరణలో గుర్తించిన లబ్ధిదారులకు అక్కడికక్కడే రుణాలను మంజూరు చేయడంతో పాటు సౌరశక్తి సామాగ్రిని అందించి తక్షణమే వారి గృహాలపై సౌరశక్తి ఫలకాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.గృహాలపై సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసుకున్న అనంతరం సౌర విద్యుత్ ద్వారా పొందిన లబ్ధిని, అదేవిధంగా అదనంగా విద్యుత్ ఉత్పత్తి చేసి ఉంటే పొందిన లాభాన్ని సంబంధిత బిల్లులను లబ్ధిదారులు తమ ఫోన్లలో స్టేటస్లుగా పెట్టుకునే విధంగా ప్రోత్సహించాలని, తద్వారా అది గమనించిన ఇతరులకు ఆదర్శంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ గూగుల్ మీట్లో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ సత్యానంద, జెడ్పి సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, బ్యాంకర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## టీడీపీ అధ్యక్షునిగా దండిబోయిన శ్రీనివాసరావు

**ఆగిరిపల్లి, మే 09,(వార్త ప్రభ )**ఈదులగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షుడుగా దండిబోయిన శ్రీనివాసరావు ని ఎకగ్రీవ ఆమోద తీర్మానం చేయడం జరిగింది. ఉపాధ్యక్షులు గా పెనుముచ్చు ఆనంద్ బాబు ,ప్రధాన కార్యదర్శి గా ఆరేపల్లి బసవయ్య ,కార్య నిర్వాహక కార్యదర్శులుగా కుప్పల వెంకటాద్రి , గుంటూరు బసవయ్య , అచ్చి నాగేంద్రబాబు , సొంగ సురేష్ , ఈడే శోభనబాబు కంభంపాటి శ్రీశైలం ,కోశాధికారి గా కోటపాటి నాగరాజు .ఈ కమిటికి టీడీపి పార్టీ పరిశీలకులుగా నూజివీడు టౌన్ పార్టీ ప్రెసిడెంట్ మల్లిశెట్టి జగదీష్ , మరియు మాజీ కౌన్సిలర్ కృష్ణ, చిట్టీనేని శివరామకృష్ణ పాల్గొన్నారు.

## సైనికుడా! నీకు సలాం!



ఉన్న ఊరు, కన్నవారు
అందరిని వదిలిపెట్టి
త్యాగాన్ని నింపుకున్న
సైనికుడా! నీకు సలాం!
దేశ రక్షణ కొరకు
నీ ప్రాణాన్ని కడకు
పణంగా పెట్టుకునే
సైనికుడా! నీకు సలాం!
దేశమే ముఖ్యంగా
రక్షణే ధ్యేయంగా
సాగిపోయే సైనికా!
నీకు పాదాభివందనం
మీరే గనుక లేకుంటే
కాపలా కాయకుంటే
మాకు నిదుర ఉండునా!
త్యాగమూర్తీ! సైనికా!!
నీ త్యాగం చూశాక!
నా ప్రాణం సైనికా!
నేను సైతం అంటుంది
నీకు మద్దతునిస్తుంది

**గద్వాల సోమన్న,**
సెల్:9866414580

## మాజీ మంత్రి, వైసిపి పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ని కలిసిన వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ సహాయ కార్యదర్శి షేక్ నజీర్,రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు మరి కొందరు స్థానిక బ్రాహ్మణ వీధిలోని, విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయం నందు శుక్రవారం మాజీ మంత్రి వేలంపల్లి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నూతనంగా నియమితులైన వైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ సహాయ కార్యదర్శి షేక్ నజీర్,మరికొందరు మాజి మంత్రి, పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావుని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు వారిని శాలువాతో సన్మానించారు. జగన్ మోహన్ రెడ్డి గారి హయాంలో ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయవలసిందిగా మరియు నేడు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ప్రజలతో కలిసి పోరాడాలని, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో షేక్ సెంషు, ఏనుగుల సునీల్, షేక్ గాలిబ్, షేక్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమం





**విజయవాడ పశ్చిమ, మే 9 : (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక ఆంజనేయవాగు సెంటర్ లోని శ్రీవీరాంజనేయ స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవము అత్యంత వైభవంగా జరిగింది. నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట పోతిన వెంకట మహేష్ ,విజయలక్ష్మి దంపతులచే శుక్రవారం ఉదయం 6 గంటల 51 నిమిషాలకు వైభవంగా నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమం వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శివస్వామీజీ, శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతీ స్వామీజీ, హనుమత్ దీక్ష పీఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ, దేవస్థానం ఈవో వై. సీతారామయ్య , వంశపారంపర్య ధర్మకర్త శ్రీనివాసరావు ఆలయ అర్చకులు పరాశరం పవనకుమారాచార్యులు, విన్నకోట శ్రీనివాసరావు శర్మ, అలాగే మురికిపూడి మణిదీప్, ఆయన శిష్య బృందం సమక్షంలో ధ్వజస్తంభ ప్రతిష్ట జరిగింది. అంగరంగ వైభవంగా వేలాది మంది భక్తుల జయ జయ ద్వానాల మధ్య ప్రతిష్టించారు. ధ్వజస్తంభ ప్రతిష్ట అనంతరం పూర్ణాహుతి, సీతారాముల కళ్యాణ మహోత్సవం, అనంతరం 4000 మంది పైచిలుకు భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ నటరాజ్ షణ్ముఖ కుమార్, బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం, సిపిఐ నాయకురాలు కొరగంజి దుర్గాంబ, వైఎస్ఆర్సిపి నరసరావుపేట పార్లమెంట్ పరిశీలకులు గౌతమ్ రెడ్డి, టిడిపి నాయకులు మైలవరపు కృష్ణ , కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి దుర్గారావు , మరుపిళ్ళ రాజేష్, ఉమ్మడి చంటి, ఎలకల చలపతిరావు, పాత శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బొమ్ము మధు, కూరాకుల నాగ , మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ ,మాజీ పాత శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పదిలం రాజశేఖర్, కేబీఎన్ కాలేజ్ డైరెక్టర్ నారాయణ రావు , నగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కమిటీ సభ్యులు బెవర సూర్యనారాయణ, బెవర శ్రీను, పోతిన బేసి కంటేశ్వరుడు, పోతిన సాంబశివరావు, మజ్జి శ్రీనివాసరావు, మాజీ కృష్ణాజిల్లా గ్రంథాలయం కమిటీ చైర్మన్ జమలపూర్ణమ్మ ,అమ్మవారి ఉపాసకులు తమ్మిన రవీనా, మాజీ కార్పొరేటర్ ఆవాల మారుతి, ఎన్జీవోస్ కృష్ణాజిల్లా సెక్రటరీ పొట్నూరి రమేష్, ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు వివి కే. నరసింహారావు, వాసవి కన్యకా పరమేశ్వరి ట్రస్ట్ సభ్యులు పెదబాబు, తంగేళ్ల రాము, ఆక్వా డెవిల్స్ ప్రెసిడెంట్ లింగిపల్లి రామకృష్ణ, బీసీ నాయకులు కనిశెట్టి లక్ష్మణరావు, యాదవ సంఘం నాయకులు సారిపల్లి రాధా కృష్ణ, మురపాల మల్లేశ్వరరావు, తదితరులతోపాటు టీం పోతిన వెంకట మహేష్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి భువనేశ్వరి పీఠాధిపతులు కమలానంద భారతి మాట్లాడుతూ ధ్వజస్తంభ ప్రతిష్ట ఎప్పుడు జరిగిందంటే భారతదేశం పాకిస్తాన్ ని తరిమికొట్టిన రోజని చెప్పమని భక్తులకి పిలుపునిచ్చారు. ఆలయానికి ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించడంఎంతో గొప్ప అదృష్టమని ,అటువంటి ధర్మకార్యాన్ని నిర్వర్తించిన పోతిన వెంకట మహేష్ ,విజయలక్ష్మి దంపతులకు అంతా శుభం కలగాలని ఆశీర్వదించారు. శైవ క్షేత్ర పీఠాధిపతి శివ స్వామీజీ మాట్లాడుతూ ఒక ఆలయానికి జీవం ఉండాలి అంటే ఆలయానికి కచ్చితంగా ధ్వజస్తంభం ఉండాలని అన్నారు. అటువంటి ధ్వజస్తంభాన్ని ప్రతిష్టేపించే ధర్మకార్యం పోతిన వెంకట మహేష్ విజయలక్ష్మి దంపతులకు దక్కడం ఎంతో గొప్ప అదృష్టమని అన్నారు. ఇటువంటి దైవ కార్య కుటుంబానికి పరిమితం కాదని, సమాజంలో అందరూ బాగుండేలాగా ఇటువంటి కార్యక్రమాల్ని నిర్వర్తించిన మహేష్ విజయలక్ష్మి దంపతులకు మంచి జరగాలని ఆశీర్వదించారు.



# తల్లి లేని లోటు తీర్చలేనిది...

## రషీదా సేవ కార్యక్రమాలకు అండగా ఉంటాం...







**మచిలీపట్నం మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రషీదా బేగం షేక్ కువైట్ లో మినిస్ట్రీ ఆఫ్ ఇంటీరియర్ పబ్లిక్ రిలేషన్ లో ఉద్యోగం చేస్తున్నారు. దగా పడిన మహిళలకు, పేద మహిళలకు, ఎటువంటి ఆదాయం లేని మహిళలకు తనకు చేతనైనంత సహాయం చేయాలన్న తలంపుతో ఒక గొప్ప సదుద్దేశంతో ఉమెన్స్ త్రైవ్ ఏపీ ఆర్గనైజేషన్, రూట్ అండ్ రైస్ సంస్థల వ్యవస్థాపకురాలు, అధ్యక్షులు. ఏడుగురు మహిళ డైరెక్టర్లతో ప్రారంభించిన ఆర్గనైజేషన్.. ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే ఐదు లక్షల మంది సభ్యులుగా చేరారు. ప్రతిరోజు జూమ్ లో మహిళా చేయూతకు పలువృత్తులపై అవగాహన కల్పిస్తూ తగిన సహాయం చేస్తూ వస్తున్నారు. 15 రోజుల క్రితమే ఇండియాకు వచ్చి స్వస్థలమైన చిత్తూరు జిల్లా గూడూరుకు వచ్చారు. 15 రోజుల పాటు ఆర్గనైజేషన్లో ఉన్న పలువురు సభ్యులను స్వయంగా కలుసుకొని సహాయం చేసి కువైట్ వెళ్లిపోయారు. దురదృష్టం కువైట్ కి వెళ్ళిన నెలలోపులోనే రషీదా మాతృమూర్తి మగ్బుల్ జాక్ (75) హార్ట్ ఎటాక్ తో రెండు రోజుల క్రితం మృతి చెందినట్లు ఫోన్ రావడంతో తన ఇద్దరు కుమారులతో గూడూరు వచ్చారు. ప్రాణంలో ప్రాణంగా చూసుకుంటున్న తల్లి మరణంతో తలడిల్లిన రషీదా జీవితంలో సర్వం కోల్పోయినట్లు.. జీవచ్ఛవంలా బ్రతకాలేమోనంత దిగులు.. తన ఉన్నతికి, తన ఈ స్థితిలో స్థిరపడడానికి కారణమైన తల్లి మృతి తీరని లోటు. అందుకే అంత దుఃఖం! రషీదా తల్లి మృతి చెందిందని తెలుసుకున్న డైరెక్టర్లు, సభ్యులు, అధికారులు, షితులు, రషీదా తల్లి మగ్బుల్ జాక్ పార్థివ దేహాన్ని కడసారి చూసి శ్రద్ధాంజలి ఘటించారు. కన్ను తెరిస్తే జననం... కన్నుమూస్తే మరణం... ఈ మధ్య ఉన్నదే జీవితం. నిరాశ్రయులైన మహిళలకు అండగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న రషీదా కు తాము అన్ని విధాల అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేయడం ఒక అపూర్వం.

# త్వరలో కొండపల్లి ప్రధాన రహదారి విస్తరణ

## అఖిలపక్ష నేతలకు ఎమ్మెల్యే వసంత హామీ



**ఇబ్రహీంపట్నం మే 09 (వార్తా ప్రభ ప్రతినిధి):** త్వరలోనే కొండపల్లి ప్రధాన రహదారి విస్తరణ చేపడతామని అఖిలపక్ష నేతలకు హామీ ఇచ్చారు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్. గురువారం నాడు కొండపల్లిలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు అఖిలపక్ష నేతలు కొండపల్లి మెయిన్ రోడ్డు విస్తరణకు అఖిలపక్ష ఏకగ్రీవ తీర్మానం చేసిందని దానికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు.కాంగ్రెస్ ,టీడీపీ,జనసేన,బీజేపీ,వైస్సార్సీపీ,వామపక్ష పార్టీ లు మరియు గ్రామపెద్దలు కలిసి అఖిలపక్షంగా ఏర్పడి సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు.రెండు గ్రామాలని మునిసిపాలిటీ గా ఏర్పాటు చేశారే కానీ సరి అయినా మౌళిక వసతులు లేక ప్రజలు చాల ఇబ్బందులకు గురి అవుతున్నారని, ముఖ్యంగా కొండపల్లి మెయిన్ రోడ్డ్ విస్తరణ కు నోచుకోక కొండపల్లి బి కాలనీ దగ్గర నుండి ఎర్ర బ్రిడ్జి వరకు రాకపోకలకు వాహనదారులు మరియు ప్రజలు పడుతున్న బాధలు పడుతున్నారని వివరించారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే త్వరలో విస్తరణ పనులకు శ్రీకారం చుడతామని, సమగ్ర సర్వే చేయించి రెండు దశలలో పనులు చేపట్టే విధంగా అధికారులకు సూచనలు చేస్తామని, ప్రణాళిక సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. కోండపల్లి లో వున్న ప్రధాన సమస్యల లైన థర్మల్ పొల్యూషన్ నియంత్రణ, కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి దృష్టి సారించి కొండపల్లి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్,జనసేన అధికార ప్రతినిధి అక్కల గాంధీ,గ్రామపెద్దలు డా గంగామధుసుధబరావు,పీసీసీ మాజీ కార్యదర్శి పి పోతురాజు ఏసుదాస్,టీడీపీ పార్టీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీను,చెన్నుబోయిన చిట్టిబాబు,జనసేన పట్టణ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్,వైస్సార్ పార్టీ నుండి జిల్లా ప్రధాన కార్యదరిశి మిక్కిలి శరభయ్య, బేగ్,పల్నాటి బాలచందర్,వామపక్ష నాయకులు బాడిస వెంకటేశ్వరరావు, లింగాల పార్వతి,బేబీ సరోజని,అక్కల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# "“గంజాయి రహిత విజయవాడ గా మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది

## ఏఐవైఎఫ్ నేత లంకా గోవిందరాజులు పిలుపు




**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గంగాయి రహిత విజయవాడగా నగరాన్ని మార్చాల్సిన బాధ్యత మనందరిపై వుందని ఏ ఐ వై ఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవింద రాజులు పిలుపునిచ్చారు.హనుమాన్ పేట ఏఐవైఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర్ కార్యదర్శి లంకా గోవిందరాజులు మాట్లాడుతూ గురువారం తనఫోన్ కి ఒక వీడియో వచ్చింది, భార్యాభర్తలు లక్ష్మీ, శివాజీ , వాళ్ళ వాళ్ళ అబ్బాయి ద్వారా ఎంత ఇబ్బంది పడుతున్నారు, ఒక వీడియో చేసి పంపించారు. అనంతరం ఆ వీడియోని నేను సోషల్ మీడియా వేదికగా, వివిధ పత్రిక గ్రూపులకి, వారికి పంపించడం జరిగింది, అనంతరం పోలీసు వారు కూడా స్పందించారు. పోలీస్ వారితోపాటు ఏఐవైఎఫ్ బృందంగా లంకా గోవిందరాజులు, కంచర్ల భార్గవ్, సింగంశెట్టి మోహన్ ప్రసాద్, లంకే సాయి, మాజీ కార్పొరేటర్ డి వి రమణబాబు తదితరులు చిట్టినగర్ కుండల బజార్ సందులో వారి ఇళ్లకు వెళ్లడం జరిగింది. అక్కడ జరిగిన సంఘటన చూసి ఆశ్చర్యపోవాల్సిన వచ్చింది, ఉదయం 20 రూపాయలు ఇవ్వలేదని వాళ్ళ అమ్మని కొట్టి, చెల్లిని కొట్టి, తండ్రిని కూడా కొట్టి, ఇంట్లో టీవీ, ఫ్రిజు, ఇతర సామాన్లు పగలగొట్టాడని మీడియా కి వివరించారు. గంజాయి మత్తులో బయటకు వెళుతూ మీ సంగతి మళ్ళీ వచ్చి చూస్తానని చెప్పి వెళ్ళిపోయాడు, తల్లిదండ్రులు బోర్ ని ఏడుస్తూ బాధను వ్యక్తం చేయగా అనంతరం వాళ్ళ అబ్బాయి బాలాజీని కేబీఎన్ కాలేజీ బ్యాక్ సైడ్ నా పట్టుకోవడం జరిగిందని ఈ సమావేశంలో వివరించారు.అనంతరం ఏసిపి దుర్గారావు వారు బృందంతో టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. విజయవాడ ప్రజానీకం అందరూ కూడా మన ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు గాని, గంజాయి తాగే వారిని గుర్తించి, స్థానిక పోలీస్ స్టేషన్ లకు లేదు 112కు ఫోన్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్,గంజాయి మొత్తుపదార్థాల రహిత విజయవాడగా తయారు చేసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని గుర్తు చేశారు. ఏఐవైఎఫ్ నాయకత్వం నిరంతరం ప్రజల్ని చైతన్యపు వస్తుందని తెలియజేశారు.ప్రజలు అందరూ ఇలాంటి మత్తు మందు, మత్తు పానం అంశాలపై అప్రమత్తంగా ఉండాలని, వీటి నియంత్రణ కోసం కలిసి కట్టుగా పనిచేయాలని గోవింద రాజులు పిలుపునిచ్చారు.

# 35వ నేషనల్ కేనోయ్ ఛాంపియన్ షిప్ లో కాంస్యం సాధించిన వర్షిత ను అభినందించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భోపాల్ లో లోయర్ లేక్ వేదికగా ఏప్రిల్ 24 నుండి ఏప్రిల్ 28 వరకు నిర్వహించిన 35వ నేషనల్ కెనోయ్ స్ప్రింట్ ఛాంపియన్షిప్ లో క్యాంసం పతకాన్ని సాధించిన అథ్లెట్ గొలుగూరి వర్షిత ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అభినందించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో అథ్లెట్ గొలుగూరి వర్షిత తన తండ్రి రాజేష్ రెడ్డి తో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాద పూర్వకంగా శుక్రవారం కలవటం జరిగింది. ఈ సందర్భంగా వర్షితను ఎంపి కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించారు. తన సబ్ జూనియర్ కే4 500 మీటర్ల విభాగంలో ఒడిషా జట్టుకు ప్రాతినిధ్యం వహించి తృతీయ స్థానం సాధించినట్లు ఎంపి కేశినేని శివనాథ్ కు వర్షిత తెలియజేసింది. పటమటలోని ఎన్.ఎస్.ఎం పబ్లిక్ స్కూల్ లో ఎనిమిదో తరగతి చదువుతోన్న వర్షిత చదువుల్లో, అథ్లెట్ గా రాణించి భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని ఎంపి కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వి.నాగేశ్వరరావు, విజయ కృష్ణ సూపర్ బజార్ చైర్మన్ వెలగ సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# " భారత సైన్యం స్థైర్యం నిమిత్తం శ్రీ దుర్గమ్మ సన్నిధి లో ప్రత్యేక పూజలు "

**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సకల లోకములకు,త్రిమూర్తులకు, దేవతలకు శక్తి ననుగ్రహించేది జగన్మాత దుర్గాదేవి అని పురాణాలు పేర్కొన్న రీతిగాభారతదేశ రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న త్రివిధ దళాలైన భారతసైన్యం కి మరింత శక్తి,స్థైర్యం అనుగ్రహించాలని, ఈ సమయంలో దేశ క్షేమం కోసం వివిధ ప్రణాళికలు రూపొందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వఅధికార యంత్రాంగములకు అదనపు శక్తి యుక్తులు అనుగ్రహించాలని ఇంద్రకీలాద్రి పై కనకదుర్గమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వి. కె. శీనానాయక్ తెలిపారు.దేశ క్షేమం, సకల పౌరుల భద్రత నిమిత్తం దేవస్థానం తరపున శ్రీ అమ్మవారిని వేడుకున్నట్లు కార్యనిర్వహణాధికారి ప్రకటించారు.

# భూభారతిలో న్యాయం చేయండి



**దంతాలపల్లి:మే 9(వార్తా ప్రభ)** దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో భూభారతి భాగంగా నిర్వహించిన రైతు సదస్సు తమకు న్యాయం చేయాలని తహసీల్దార్ సునీల్ రెడ్డి కి రైతులు కృష్ణయ్య , నర్సయ్య లు దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం మేము భూమి కొనుగోలు చేసి సేద్యం చేసుకుంటున్న క్రమంలో గ్రామానికి చెందిన కొంతమంది దళారులు మా భూమిని వేరే వారికి అమ్మినట్టుగా దొంగ కాగితాలను సృష్టించి భూమిని ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దాని నుండి కాపాడాలని భూభారతి రైతు సదస్సులో రెవెన్యూ అధికారులకు దరఖాస్తు ఇచ్చినట్లు సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని వేడుకున్నట్లు తెలిపారు.

# వేల్పూరు తెదేపా అధ్యక్షుడిగా చీలి అజయ్, ప్రధాన కార్యదర్శిగా పామర్తి శివకొండలు బాధ్యతలు స్వీకారం



**విజయవాడ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేల్పూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గా చీలి అజయ్, ప్రధాన కార్యదర్శి గా పామర్తి శివ కొండలు బాధ్యత స్వీకరించారు. గ్రామ కమిటీ మొత్తం వీరిద్దరి ని ఏకగ్రీవంగా ఆమోదించారు. తమకు ఇలాంటి బాధ్యతలు అప్పగించిన తెదేపా సీనియర్ నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ నాయకులు కార్యకర్తలను కలుపుకుని పార్టీ అభివృద్ధి కోసం పాటు పడతామని అజయ్, శివ కొండలు ఈ సందర్భంగా తెలిపారు. అంటే గాకుండా తమపై నమ్మకంతో తమకు ఇంతటి బాధ్యతలు అప్పగించిన మండల పార్టీ అధ్యక్షులు సూదిమల్ల రవీంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నే ధనయ్య, డి సి యార్లగడ్డ రాజా, ఏఎంసి వైస్ చైర్మన్ మల్లంపల్లి కళ్యాణి, కంకిపాడు మండల పార్టీ మాజీ అధ్యక్షులు కొండవీటి శివయ్య, చలసాని బుజ్జి , మాజీ సర్పంచ్ జయరాం, కొణిజేటి రాజా బాబు,పరస మురళి కృష్ణ,అందరికి పేరు పేరు నా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ పాల్గొన్నారు.

# మా భూములు ఇచ్చేది లేదు

## ల్యాండ్ పూలింగ్ ను వ్యతిరేకమనని తేల్చి చెప్పిన కాచవరం, కేతనకొండ రైతులు



**ఇబ్రహీంపట్నం, మే 9 (వార్తా ప్రభ ప్రతినిధి):** ల్యాండ్ పూలింగ్ లో తమ భూములు ఇవ్వబోమని కాచవరం, కేతనకొండ రైతులు తేల్చి చెప్పారు. అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు మండల పరిధిలోని కాచవరం, కేతనకొండ గ్రామాల్లో శుక్రవారం ల్యాండ్ పూలింగ్ గ్రామ సభలు నిర్వహించారు. ఆర్డీవో కె.చైతన్య మాట్లాడుతూ అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ఇక్కడ భూములు పరిశీలన జరిగిందన్నారు. హైదరాబాదు నుంచి అమరావతి ప్రాంతానికి మూడు గంటల్లో చేరుకునేలా ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయని, ఆరు వరసల హైవే నిర్మాణానికి కూడా ప్రతిపాదంలో పెడుతున్నారని చెప్పారు. ఈ ప్రాంతం రాజధానికి ముఖ ద్వారం గా ఉండబోతుందని తెలిపారు. ప్రభుత్వం రైతుల నుంచి భూమి తీసుకుని 2.5 శాతం నష్టపరిహారం చెల్లించనున్నట్లు వివరించారు. తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేతన కొండలో 280, కాచవరంలో 5900 ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు. ల్యాండ్ పూలింగ్ లో భూములిచ్చిన రైతులకు ఎకరాకు 1000 గజాల నివాసయోగ్యం, 250 గజాల కమర్షియల్ కోసం రైతులకు ఇస్తారని తెలిపారు. సభల్లో రైతులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. 99 శాతం రైతులు చిన్న, సన్నకారు రైతులు భూమిపైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఈ ప్రాంతం ఎప్పటినుంచో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. తక్షణం అవసరాలు తీర్చుకోవడానికి, ఆడపిల్లల వివాహాలు చేసుకోవడానికి ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. రాజధానిలో భూములు ఇచ్చిన రైతులకు 10 సంవత్సరాలు అయినా న్యాయం జరగలేదన్నారు. ల్యాండ్ పూలింగ్ లో భూములు తీసుకుంటే రైతులు కూలీలు ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.

# బొలిశెట్టికి దివిసీమ విశేషాలతో కూడిన జ్ఞాపిక అందజేసిన కొండవీటి



**కోడూరు, మే 9 (వార్త ప్రభ) :**జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనసేన పార్టీ పర్యావరణ విభాగ ప్రధాన కార్యదర్శి, జల బిరాధారి జాతీయ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణకు జనసేన పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి కొండవీటి సునీత ఆత్మీయ జ్ఞాపకను అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదగా అందించారు.దివిసీమలోని శ్రీకాకుళం ఆంధ్ర మహావిష్ణు దేవాలయం, చల్లపల్లి రాజా కోట, మోపిదేవి సుబ్రమణ్యేశ్వర స్వామి, దివిసీమ జీవనాడి పులిగడ్డ ఆక్విడేట్ హంసలదీవి వేణుగోపాలస్వామి దేవాలయం, పవిత్ర కృష్ణ సాగర సంగమం, ఉల్లిపాలెం లో గల దేశంలోని అతిపెద్దైన తెలుగు తల్లి విగ్రహం, కృష్ణా నదిపై చిట్ట చివరి వారధి అయినటువంటి ఉల్లిపాలెం భవానిపురం బ్రిడ్జి తో పాటు దివిసీమ లో విశేషాలతో కూడిన చిత్రపటాన్ని బొలిశెట్టి సత్యనారాయణకు అందజేశారు.శుక్రవారం నాడు కృష్ణానది జల యాత్ర కార్యక్రమ ప్రారంభానికి విచ్చేసిన సత్యనారాయణను మర్యాదపూర్వంగా సునీత కలుసుకున్నారు.దివిసీమ విశేషాల తో కూడిన జ్ఞాపిక చాలా బాగుందని బొలిశెట్టి సత్యనారాయణ కొండవీటి సునీతను అభినందించారు.యువ నాయకులు మండలి వెంకట్రామ్ తో పాటు అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీనేతలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం.

## . ఐసిడిఎస్ సూపర్వైజర్ బి. శ్యామల గౌరీ



**కృత్తివెన్ను మే 9 (వార్త ప్రభ)** కృత్తివెన్ను మండలంలోని చిన చందాల అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బి .శ్యామల గౌరి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేసుకోకూడదని బాల్యవివాహాల వల్ల అనేక నష్టాలు కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు.ఏఎన్ఎం సృజన మాట్లాడుతూ పీరియడ్స్ వచ్చినప్పుడు ఆడపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు .వెలుగు వివో జ్యోతి 11 నుంచి 18 సంవత్సరాలలోపు ఆడపిల్లలు తీసుకోవాల్సిన ఆహారం గురించి తెలియజేశారు.బుక్ కీపర్ నాగలక్ష్మి ఈ వయసులో ఎటువంటి ఆకర్షణలకు కిషోర్ బాలికలు ఆకర్షింపబడకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ప్రియ కుమారి ,లక్ష్మి అనసూయ, భాగ్యలక్ష్మి వరలక్ష్మి, చిన్న లక్ష్మి, హెల్పర్ నాగలక్ష్మి, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పట్ల అవగాహన కలిగిన నేత విద్యాసాగర్

- పోరాట పటిమ గల నాయకుడు విద్యాసాగర్ ను రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నుకుందాం.
- ఎన్టీఆర్ జిల్లా ఎన్జీజీవో కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం.




**విజయవాడ, మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత మూడు దశాబ్దాలుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో సేవలందిస్తూ పోరాటపటిమ గల నాయకుడిగా గుర్తింపు పొందిన ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ ప్రస్తుత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలపర్తి విద్యాసాగర్ రాష్ట్ర అధ్యక్షులుగా అభ్యర్థిత్వానికి ఎన్టీఆర్ జిల్లా పూర్తి మద్దతు తెలుస్తుందని జిల్లా కార్యవర్గ సమావేశం తీర్మానం చేసిందని ఎన్జీజీవో అధ్యక్షులు డి. సత్యనారాయణ రెడ్డి తెలిపారు గాంధీనగర్ లోని ఎన్జీజీఓ హోంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్జీజీవో కార్యవర్గ సమావేశం డి.సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత అధ్యక్షులు కేవీ శివారెడ్డి పదవీకాలం ఈ నెలాఖరుకు ముగుస్తున్న నేపథ్యంలో నూతన అధ్యక్షుడని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించగలగే నాయకత్వానికి విద్యాసాగర్ మంచి ఉదాహరణ అన్నారు. చేపట్టిన ప్రతి పదవికి న్యాయం చేసిన చరిత్ర ఆయనకు ఉందన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో ఉద్యోగులు ఎదుర్కొన్న అనేక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్జీజీవో పూర్వ అధ్యక్షుడిగా ఆయన అనుసరించిన పోరాట విధానాల వల్లనే ఉద్యోగులకు ఎంతోకొంత ఉపశమనం లభించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించిన వేతన సవరణ కమిషనర్ ని వెంటనే ఏర్పాటు చేయాలని, వేతన సవరణ 01 జుల్కె 2023 నుంచి అమలు చేయవలసి ఉండగా, నేటి వరకు వేతన సవరణ కమిషనర్ ని నియామకం చేయకపోవడంతో ఉద్యోగులు తమకు హక్కుగా దక్కాల్సిన ఆర్థిక ప్రయోజనాలను నష్టపోతున్నారని వెంటనే కమీషనర్‌ను నియమించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. ఉద్యోగులకు బకాయి ఉన్న మూడు డి.ఏలు మంజూరు చేయవలసి ఉన్నదని, కనీసం ఒక డి.ఏ మంజూరు, సరెండర్ లీవ్ బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు వివి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద పెండిరగ్ లో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షన్ దారులు సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర నాయకత్వం అడుగులు వేస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దశలవారీగా అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో సామరస్య పూర్వక విధానం తో పరిష్కరిస్తున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగులందరూ విద్యాసాగర్ నాయకత్వాన్ని బలపరుస్తున్న విషయాన్ని గుర్తించు కోవాలన్నారు. గత ప్రభుత్వ హయాములో దాదాపుగా 30 వేల కోట్ల రూపాయల బకాయిలు పెండిరగులో ఉందన్నారు. గత ప్రభుత్వం హయాంలో స్వేచ్ఛగా మాట్లాడుకునే అవకాశం గాని, నిరసన తెలిపే హక్కును కూడా హరించిందని గుర్తు చేశారు. నిరసన గళం ఎత్తిన వారిపై 3 వేలకు పైగా కేసు నమోదు చేసిందని పేర్కొన్నారు. రాష్ట్ర సంఘ నేతల విజ్ఞప్తి మేరకు నూతన ప్రభుత్వం 7500 కోట్ల బకాయిలు ఉద్యోగులకు చెల్లించిందన్నారు. జిల్లా కార్యదర్శి పి.రమేష్ మాట్లాడుతూ సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగిన విద్యాసాగర్ వంటి నాయకులు ఇటువంటి కీలక సమయంలో ఎంతో అవసరమని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా ఆర్థిక సమస్యల కారణంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆయా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ పొందడంతో పాటు ఆ హామీలను ప్రభుత్వం నిలుపుకునేలా విద్యాసాగర్ నిర్విరామంగా కృషి చేస్తున్నారన్నారు. ఇటువంటి నాయకుడు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైతే ఉద్యోగ వర్గాల సమస్యలు సంతృప్త స్థాయిలో పరిష్కారమవుతాయని రాష్ట్రంలోని ఉద్యోగులందరూ భావిస్తున్నారన్నారు. రాష్ట్ర సంఘానికి అధ్యక్ష బాధ్యతలు సంకల్పబలం కలిగిన విద్యాసాగర్ కి అప్పగించాలని కోరుతున్నామన్నారు. ప్రతి నెల ప్రచురించే ఎన్జీవో సమాచారం పుస్తకం ఉద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందని పెద్ద ఎత్తున ఉద్యోగులను చందా దారులుగా చేర్చేందుకు కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బి. సతీష్ కుమార్, జి. రామకృష్ణ, ఎం.రాజుబాబు సిహెచ్ దిలీప్ కుమార్, బి. నాగేంద్రరావు, డి. విశ్వనాథ్, కె. శివలీల, నగర శాఖ అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్, కార్యదర్శి ఎస్కె నజీరూద్దీన్ జిల్లాకు చెందిన తాలూకా యూనిట్ కార్యదర్శులు పురుషోత్తం రాజు ప్రకాష్ శ్రీనివాస్ వెంకటేశ్వర రావు సాంబశివరావు రఘుపతి రవి కుమార్ శివారెడ్డి తాలూకా యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, డిఇసి మెంబర్లు పాల్గొన్నారు.

